అభివృద్ధిని చూసి ఓటెయ్యండి..

బీఆర్ఎస్ గెలుపు కోసం కార్పొరేటర్ల ప్రచారం..

మియాపూర్, నవంబర్ 16 : శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా కార్పొరేటర్లు ముమ్మర ప్రచారం చేస్తున్నారు. మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ నార్నెశ్రీనివాస్‌రావు, ఆల్విన్ కాలనీ డివిజన్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్‌ల నేతృత్వంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేపడుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి విజయాన్ని అందించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మియాపూర్ డివిజన్‌లో పార్టీ శ్రేణులతో ప్రచారంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

చందానగర్ ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ మంజులరెడ్డి

కొండాపూర్, నవంబర్ 16 : శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముచ్చటగా మూడోసారి గెలుపు ఖాయమని చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి మద్దతుగా నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారంలో ఆమె బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముచ్చటగా మూడోసారి గెలుపు ఖాయమన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌కు మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

హైదర్‌నగర్ డివిజన్‌లో ప్రచారంలో కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ప్రచారంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్

చందానగర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ మంజులరెడ్డి

కొండాపూర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ హమీద్ పటేల్

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ప్రజలను పలకరిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ

పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టండి

శేరిలింగంపల్లి, నవంబర్ 16: గచ్చిబౌలి డివిజన్‌లోని గచ్చిబౌలి, ఇందిరానగర్ కాలనీలలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా గురువారం ఇంటింటికి పాదయాత్ర నిర్వహించి బీఆర్ఎస్ పార్టీ తరుపున ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి శేరిలింగంపల్లి అభ్యర్థి అరెకపూడి గాంధీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, మహిళ నాయకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

కొండాపూర్, నవంబర్ 16 : అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమాలను కాంక్షిస్తూ ముందుకు సాగుతున్న బీఆర్ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అభ్యర్థి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి మద్దతుగా గురువారం ఆయన కొండాపూర్ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

గచ్చిబౌలి డివిజన్‌లోని ఇందిరానగర్‌లో పూల దుకాణంలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ సాయిబాబా

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి మద్దతుగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్‌లో గురువారం ఎమ్మెల్యే సతీమణి శ్యామల దేవి, కుమారుడు పృథ్వీ గాంధీలు ఇంటింటి ప్రచారం చేశారు. అనునిత్యం ప్రజా సంక్షేమం, అభివృద్ధిల కోసం పాటుపడే వ్యక్తిత్వం ఉన్న గాంధీని అధిక మెజార్టీతో గెలిపించుకుందామని ప్రజలను కోరారు.

కొండాపూర్, నవంబర్ 16

శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి మద్దతుగా గురువారం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, డివిజన్ ప్రెసిడెంట్ బాలింగ్ గౌతమ్‌గౌడ్

– కొండాపూర్, నవంబర్ 16

బ్యాలెట్‌లో మొదటి నంబరు కారుదే

బ్యాలెట్ పేపర్‌లో మొదటి సంఖ్యగా బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీకి కేటాయించిన కారు గుర్తు

మియాపూర్, నవంబర్ 16 : శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసన సభ్యత్వానికి ఈ నెల 30 న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియటంతో తదుపరి ప్రక్రియపై అధికారులు దృష్టి సారించారు. నియోజకవర్గ బరిలో మొత్తం 31 మంది అభ్యర్థులు తేలటంతో..గురువారం సదరు అభ్యర్థులందరికీ గుర్తుల కేటాయింపును చేపట్టారు. ఇందులో భారాసా అభ్యర్థి అరెకపూడి గాంధీ జాబితాలో మొదటి సంఖ్యలో పార్టీ కారు గుర్తుతో ముద్రించారు. కాగా మొత్తం 31 మంది అభ్యర్థులలో 13 మంది వివిధ పార్టీలకు చెందిన వారుండగా.. మిగిలిన 18 మంది స్వతంత్ర అభ్యర్థులే. అభ్యర్థుల సంఖ్య గతం కంటే ఎక్కువగా ఉండటంతో ఈ సారి స్వతంత్ర అభ్యర్థులకు భిన్నమైన గుర్తులు కేటాయించబడ్డాయి. అయితే 31 మంది పోటీ నేపథ్యంలో పోలింగ్‌కు రెండో ఓటింగ్ యంత్రం అనివార్యమయింది. దీంతో ఇక్కడి నియోజకవర్గ ఎన్నికల అధికారి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో అదనపు యంత్రాల సేకరణకు అధికారులు చర్యలు చేపట్టారు. అదనంగా వచ్చే యంత్రాల నేపథ్యంలో.. తిరిగి రాజకీయ పక్షాల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లను తెరిచి యంత్రాల ర్యాండమైజేషన్‌ను ఎన్నికల అధికారులు చేపట్టనున్నారు.

ప్రారంభమైన అన్న సమారాధన

వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప దేవాలయంలో గురువారం 45 రోజుల పడి పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా వేద మంత్రాల నడుమ ధ్వజారోహణ కార్యక్రమాన్ని గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అన్న సంతర్పణను చేపట్టారు. మండల దీక్షలో భాగంగా ఆలయంలో 45 రోజుల పాటు నిత్యం పడి పూజ, అన్న సంతర్పణ కొనసాగుతాయని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. కాగా అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

– మియాపూర్, నవంబర్16

సందడిగా హామ్‌స్టేక్ కాలేజ్ ఫ్రెషర్స్ డే

ఫ్రెషర్స్ డే వేడుకల్లో సందడి చేస్తున్న విద్యార్థులు

కొండాపూర్, నవంబర్ 16 : హామ్‌స్టేక్ కాలేజ్ ఫ్రెషర్స్ డే వేడుకలు గురువారం మాదాపూర్‌లో సందడిగా సాగాయి. 'బ్లాక్ అండ్ వైట్' థీమ్‌తో ఏర్పాటు చేసిన వేడుకలలో విద్యార్థులు ర్యాంప్ వాక్‌లతో అలరించారు. కొత్తగా చేరిన విద్యార్థులలో ధైర్యాన్ని నింపేలా, వారిలో ఉత్సాహాన్ని నింపుతూ ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహిస్తున్నట్లు కాలేజ్ యాజమాన్యం పేర్కొంది. విభిన్న రకాల వస్త్రాలతో, సరికొత్త థీమ్‌లతో ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సు విద్యార్థులు అలరించారు.

పుస్తె మట్టెలు అందజేత..

కొండాపూర్, నవంబర్ 16 : శేరిలింగంపల్లి పాపిరెడ్డి కాలనీకి చెందిన మనోహర చారి కుమార్తె వివాహానికి గురువారం హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్‌కుమార్ దంపతులు పుస్తె మెట్టలను అందజేశారు. గత 8 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టామని, అందులో భాగంగానే ఆడపడుచుల వివాహాలకు పుస్తె మెట్టలను అందజేస్తున్నట్లు విజయ్ కుమార్ తెలిపారు.